


సాధారణంగా నాటకాలకు ఒద్దిక జరుగుతున్న చోట సందడిగావుంటుంది. ఆరోజు మరీ సందడిగా వుంది.

ఒక కంచంలోతిని ఒకమంచంలో పవ్వళించే వాళ్ళు, బొందులు వేరైనా ప్రాణాలొక్కటే ననదగినవాళ్ళు, అయిన సుందరమూ, శంకరమూ చేతులుకూర్చుకుని హాల్లో ప్రవేశించేసరికి వాళ్ళకు కనిపించిన దృశ్యమిది:

అక్కడ సమావేశమైన పదిపదిహేనుగురు నటులు ఒకరికంటే ఒకరు బిగ్గరగా మాట్లాడ్డానికి ప్రయత్నిస్తున్నారు. వాళ్ళల్లోవాళ్ళు ప్రసంగానికి దిగినట్లయితే అదేమంత చెప్పకోదగ్గ సంగతి కాదుగాని, వచ్చిన చిక్కేమిటంటే అందరూ ఒకరితోనే మాట్లాడ్డానికి ప్రయత్నిస్తూ, ఆ ప్రయత్నంలో క్రిందుమీదులై పోతున్నారు.

అందరిచేత అలాతేవాగిస్తూ, తనుమాత్రం మౌనంగాకూర్చున్నఅమ్మాయికి పాతికేళ్ళుంటాయో వుండవో చెప్పడం కష్టం. కోలముఖాన్ని మోకాళ్ళ ఆనించుకుని, రెప్పలల్లాడని మృగనీళ్ళలాంటి లోచనాలతో ఎట్టయెదుటి సంరంభాన్ని తిలకిస్తూ ఆమె నిశ్చింతగా కూర్చుంది.

"రావోయ్ సుందరం! ఈమె ప్రభావతి. మన నాటకంలో హీరోయిన్నమాట! అహా ఏయ్ ప్రభా! ఇదివరకే చెప్పాంగా, ఈయనే సుందరం!" అన్నాడు ఓమూల కుర్చీపైన కూర్చుని హార్మోనియంపైన సాధనచేస్తున్న జయరాం

"హలో" అంటూ తలపైకెత్తి 'నమస్కారమండి' అంటూ భరతనాట్యభంగిమలా చేతులు జోడించి హీరోయిన్ ప్రభావతి సుందరం కేసి ప్రసన్న దృక్కులు బరపింది.

ఆ చూపుతో సుందరానికి నిలువుగా బంగారు మలామా వేసినంత సంబరం కలిగింది. ఆ ఆనందంలో అతడు శంకరాన్ని ఆమెకు పరిచయంచేయడం గూడా మరచిపోయాడు.

"మీరేం చేస్తుంటారండీ ?" ప్రభావతి ప్రశ్నించింది.

"ఏమీ, చేయడానికేముంది? నాన్నగారు యింజనీరింగు చదవమంటారు అమ్మ మెడికల్ కోర్సుకు వెళ్ళమంటుంది. నాకేమో నాటకాలంటే

[illegible]..."

సుందరం చెప్పుకుపోతున్నాడు. శంకరానికి ఒళ్ళు మండుకొస్తుంది— వీడి గొప్పలున్నా వీడున్నా, నాన్నగారు యింజనీరింగు చదవమన్నాడట! లేదంటే యింజనుక్లీనరు పనికి అప్లికేషను పెట్టుకోమన్నాడేమో! సందు దొరికిందోలేదో వెనకాముందు చూడకుండా కోసేస్తున్నాడు... వారిజాక్షులందు బొంకవచ్చునన్న శుక్రనీతికి విముఖుడుగాడు శంకరం. కాని అవాక్యంను, కాకపోతే అవకాశాన్ని అందరికీ పంచిపెట్టడం న్యాయం. అలాకాకుండా ఒక్కడే దోచుకోడం అన్యాయం.

"సైలన్స్ప్లీజ్. ఇంక రిహార్సల్ ప్రారంభిద్దాం" అన్నాడు జయరాం.

ముళ్ళపైన కూర్చున్నట్లున్న శంకరానికి కాస్త రిలీఫ్ కలిగింది. రెండో సీనులో తనపాత్ర వస్తుంది. అప్పుడు చూపించాలి తనతడాఖా.

అడ్వొకేటు నరసింగరావుగారి ఆఫీసుగది. కాలం: సాయంకాలం అయిదుగంటలు. గుమాస్తా సుధాకరం (సుందరం) ఏదో వ్రాసుకుంటున్నాడు. ప్రవేశం అడ్వొకేటుగారి అమ్మాయి నిర్మల (ప్రభావతి): "ఎంతసేపూ అలా యంత్రంలా వ్రాస్తూ కూర్చోక పోతేకాసేపు హాయిగా మాట్లాడరాదూ!" అంటుంది నిర్మల. "ఏం మాటలున్నాయి" అంటాడు మెల్లగా సుధాకరం! నిర్మలముఖం ముడుచుకుని కూర్చుంటుంది. సుధాకరం అనునయించడానికి పూనుకుంటాడు. నిర్మల సుధాకరాన్ని స్త్రీహృదయం అర్థం చేసుకోలేని అవివేకివని తూలనాడుతుంది. సుధాకరం కిటికీలోంచి వెలుపలికి చూస్తూ 'నీకూనాకూ మధ్య దాటరాని అగాధముంది నిర్మలా' అంటాడు. ఉడుకుమోత్తనంలో నిర్మల అయిదేళ్ళ పసిపాప అయిపోతుంది. తెగువచూపించవలసింది పోయి ఆడదానిలా లేని సందేహంతో వెనకాడుతున్నావని సుధాకరాన్ని దుయ్యబడుతుంది. ఎలాగైతేనేం పదినిముషాల తర్జన భర్జన తర్వాత యిద్దరికీ రాజీ కుదురుతుంది. అంతలో షికారుకు వెళ్ళిన నరసింగరావు గారు తిరిగొస్తారు. వస్తూ వస్తూ "అమ్మాయ్ నిర్మలా! ఒక శుభవార్త. మీబావ అమెరికా నుంచి తిరిగొస్తున్నారు" అంటారు— తెర.

రెండో రంగం. స్థలం: అదేమేడలో హాలు. నిర్మల కూర్చీలో కూర్చుని వారపత్రిక చదువుకుంటుంది. హుటాహుటిగా ప్రవేశిస్తాడు వీరేశం (శంకరం). ప్రవేశించిన వీరేశానికి ప్రారంభంలోనే పల్నాటి చేంతాడంత డైలాగుంది.

వీరేశం: హలో మై డియర్ నిర్మలా! చెబితే నవ్వుతావుగాని, ఈ మూడేండ్లుగా నా శరీరం మాత్రమే అక్కడుంది. పంచప్రాణాలు యిక్కడే వుండిపోయాయి. నీకోసం పారావారాలు లంఘించి, గిరిశృంగాలుదాటి, రుమేనియా, బల్గేరియా, అరేబియా మున్నగు దేశంబుల నధిగమించి గంటకు ఆరువందలమైళ్ళ వేగంతో పరుగెత్తివచ్చాను.

నిర్మల: మృచ్ఛకటికలో శకారుడు మాట్లే— అవి ఓ ఉపమానం కల్పుకోగూడదా బావా!

నటులు గొల్లున నవ్వేశారు. అందరితోబాటు ప్రభావతి గూడా నవ్వింది.

శంకరం చిక్కు తప్పి పోయాడు, కొండంత

[illegible]
బిగుసుకుపోయాడు.

"మీ కావిష్యంది శైకాగారూ!" హెచ్చరించాడు జయరాం.

"ఆకాశంలో ఊపిరాడవద్దంటండీ?" చిరునవ్వు మిళితం చేసి ఛలోక్తి విసిరింది ప్రభావతి.

పటులిపారి మరీ దగ్గరగా నవ్వేశారు. శంకరం ప్రభావతి వైపు చురచురా చూశాడు. తూమ్మా పోర్షను అందుకున్నాడు.

అందుకున్నాడే గాని నటించడానికి కాళ్ళూ చేతులు సరిగ్గా ఆడడం లేదు శంకరానికి! అక్కడక్కడా వాక్యాలకు వాక్యాలే మరచిపోతున్నాడు. మాటిమాటికీ జయరాం కలుగజేసుకో వలసి వచ్చింది.

రిహార్సల్ పూర్తికాగానే మిత్రులిద్దరూ కలువలికి వచ్చారు. ఒకటిరెండు ఫర్లాంగుల దూరం మౌనంగా నడిచారు. అంతరంగంలో సుళ్ళు తిరుగుతున్న చిరాకును కోపాన్ని ఎలా వ్యక్తంచేయాలో తోచక కాసేపు తబ్బిబ్బుపడి ఆఖరుకు నోరు తెరిచేశాడు శంకరం.

అతడు మొదట తన నటనలో వంకలు కనిపెట్టిన జయరాంని నిందించాడు. సభ్యతంటే ఏమిటో తెలియదన్నవేరం మోపి నటుల పైన తిట్ల వర్షం కురిపించాడు. చివరికతడి కోపం ప్రభావతిపైకి ప్రసరించింది. "ఏం చూచుకుని ఆవిడకంత మిడిసిపాటు! పెద్దాటేంటి

# తిలా పాపం

అయినట్టు ఆవిడ పోజులు పెట్టడము ఆమాత్రానికే వీళ్ళు పరవశించిపోవడమూనా! ఛా, సంస్కారమూ మన్నా! ఇలాంటి సమాజాల్లో చేరడం బుద్ధి తక్కువ!"

సుందరం తెల్లబోయాడు. ఉన్నట్టుండి తన మిత్రుణ్ణి ఏదైనా దయ్యం ఆవేశించిందేమోనన్నంత ఆశ్చర్యం కలిగిందతనికి! "అదేంమాటరా శంకరం! నాకు తెలిసినంతలో ఆవిడ నటన బాగానేవుంది. ముఖ్యంగా ప్రణయ ఘట్టాల్లో...."

"చాల్లేవోయ్, నువ్వే మెచ్చుకోవాలి. అది ఒక నటనేనంటే బాలిక వృద్ధలొక్కని దావాలనిపిస్తుంది నాకు! నేను ఢంకా బజాయించి చెబుతున్నాను ఈ నాటకప్రదర్శనం పైన రాళ్ళు పడకపోతే నాకు మారుపేరుపెట్టు.." సుందరానికి తన మిత్రుడి ధోరణిమతరామూ అర్థంగావడంలేదు. ఆ మాట కొస్తే అప్పుడాతనికి అర్థంచేసుకునే ఓపికాలేదు. ఏవేవ తీయటి తలపులు అతడి మనోవీధిలో సవార్లు తిరుగుతున్నాయి.

ఆరోజు నాటక ప్రదర్శనమనగా తెల్లవారి నప్పటినుంచి శంకరానికి మనసు మనసులో లేదు. ప్రొద్దు ఎక్కనూ ఎక్కనూ నాటకంలో ఏదో అను కోని అవాంతరంవల్ల రసాభాసజరిగి, ప్రదర్శనం అపహాస్యం పాలైపోగలదని ఎవరో తనతో మరి మరీ చెబుతున్నట్టు అతడు భ్రమించసాగాడు. కాస్త

తీవ్రంగా ఆలోచించినంటే అదంత కష్టమేమీ కాదని. తన అంతరాంతరాల్లోని గాఢమైన ఆకాంక్ష మాత్రమే నని అతనికి తెలిసి వుండేది!

శంకరం ఆలోచిస్తున్నాడు — నాటకంపాడై పోవడానికి ఎక్కడ ఏ చిన్నలోపం జరిగినా చాలు. సమయానికి కరెంటురాక పోయినా, మైకు చెడి పోయినా ఆశ వదులుకోవలసిందే! పోనీ అవన్నీ బాగానే వున్నప్పటికీ ఉన్నట్టుండి మబ్బులు క్రమ్మి వానకురవగూడదని పూచి ఏమిటి? అదే పర్మనెంటు. అనలే ఓపెన్ ఏర్ థియేటరు. ఎక్కడి వాళ్ళక్కడ దూసుకుంటే వీళ్ళు చిక్కరించి రావాలి!

ఆరుగంటలకే మేకప్ మొదలు పెట్టారు. గ్రీన్‌రూములో కూర్చున్న శంకరానికి రికార్డుల సంగీతం, కారు హారన్ల మ్రోత, మనుషుల కలకలం, మైకు పరీక్షిస్తున్న అలికిడి వినిపిస్తున్నాయి. అయినా అప్పటికీ నాటకానికి ఏదో ఆటంకం దాపురించ వచ్చునని ఏదో అదృశ్యశక్తి అతడికి భరవసా యిస్తూనే ఉంది.

మేకప్ పూర్తికాగానే శంకరం స్టేజిపైకి తొంగి చూశాడు. దీపాలు జాజ్వల్యమానంగా వెలుగుతున్నాయి. శివం చిటుక్కుమన్నా ఆ శబ్దాన్ని మైకు రిపీటు చేస్తుంది. అతడు ఆదరా బాదరా ద్వారం దగ్గరికి పరుగెత్తి ఆకసంవైపు చూచాడు. నిర్మలా కాశంలో తారకలు ముత్యాల ప్రోవుల్లా మెరిసి పోతున్నాయి.

శంకరం నిల్చోలేక పోయాడు. అలాగని కూర్చోనూ లేకపోయాడు. ఇంక తన కొక్కటంటే ఒక్క ఉపాయం మాత్రమే మిగిలివుంది. నడిచేప్పుడూ లేకుండా తను ఏ చీకటి దారిలోనైనా పడి మాయ మైతే? నాటకం ఎక్కడ మునుగుతుంది. కాని అలా చేస్తే తన పరువు దక్కదు. ఈ నాటకానికి ఎలాగైనా అవాంతరం కలగాలి. కాని అది తన మూలంగా కలగకూడదు. కలిగినా ఆ విషయాన్ని ఇతరులు పసిగట్టడానికి వీలుండగూడదు!

సరిగ్గా ఎనిమిది గంటలకు నాటకం ప్రారంభ మైంది. మొదటి రంగం ముగిసేసరికి నాటకం పట్ల ప్రేక్షకుల్లోను సదభిప్రాయం నేర్పాటు పోయింది. సుందరమూ, ప్రభావతీ బాహ్య ప్రపం చాన్ని విస్మరించి తమ పాత్రల్లో లీనమై పోయారు. ఆ పరిస్థితిలో శంకరానికి అలాంటి ఏకాగ్రత కుదిరేది కాదు. ఇది నాటకం. తనొక నటుడు. ఏదో మాట్లాడాలి ఏవో హావభావాల్ని ప్రదర్శించాలి అన్న విషయాన్ని మాటిమాటికీ జ్ఞప్తికి తెచ్చుకొంటూ అతి డొలాగో రెండోరంగం నుంచి బయటపడ్డాడు.

శంకరం మనసు నిప్పులు త్రొక్కిన కోతే అయింది. అతడు నిల్చోలేక, కూర్చోలేక కాలు గాలిన పిల్లిలా తెరవెనుక చెడ తిరుగసాగాడు. తన నటన బాగుండినా బాగుండకపోయినా ఈ నాటకం మేమో జయప్రదంగా కొనసాగిపోతుంది. నాటకానికి వచ్చిన పెద్దలు ప్రదర్శనానంతరం సుందరాన్ని, ప్రభావతిని ప్రశంసలతో ముంచివేస్తారు. అంటే ఏమన్నమాట! తనొక నటుడుగా సంపాదించిన ప్రతిష్ఠ సమస్తం, ఈనాటి రాత్రితో నశ్శేషం కొట్టుకపోతుందన్నమాట!



శంకరం తనను తాను నిలవరించుకోలేకపోయాడు. ఏమైనా చేయాలి. ఏదో ఒకటి చేయాలి. వీరభద్రుడిలా తనీ దక్షయజ్ఞాన్ని విధ్వంసం చేయాలి.

శంకరం సైడ్ కర్టెన్ తొలగించి స్టేజిపైకి చూచాడు. అప్పటికి మూడో రంగం పూర్తయి నాలుగో రంగం జరుగుతోంది. కష్టాలు కలకాలం ఉండవని ఓదారుస్తూ కథానాయకి, అవసరాలకు వాడుకోమని తన మెడలోని నెక్లెస్ తీసి కథానాయకుడి చేతికిస్తోంది. పరిస్థితుల ప్రభావానికి లొంగిపోక చేసేది లేక కథానాయకుడు నెక్లెసు తీసి జేబులో వేసుకున్నాడు.

శంకరం బుర్రలో తటాలున ఓ తటిల్లత మెరిసింది.

* * *

అయిదోరంగం తర్వాత క్రిందికి వ్రాలిన తెర అరగంటసేపటికిగానీ పైకి లేచిందిగాదు. బహుశా రంగస్థలం పైన పెద్దసెట్టు వేస్తున్నారేమో అనుకున్నారు ప్రేక్షకులు.

సెట్టు కాదు గానీ తెరవెనుక పెద్ద రట్టు జరుగుతోంది. నాలుగో రంగంలో ప్రభావతి సుందరం చేతికిచ్చిన నెక్లెసు అతడి పాంటు జేబులో కనిపించలేదు! తొందరలో దుస్తులు మారుస్తూ నగను తీసి భద్రపరచడం మరిచాడు సుందరం. పాంటు అత డెక్కడ తీసేశాడో అక్కడే పడిఉంది. దానితో జేబుగూడా అలాగే ఉంది. లేనిదొకటే—అది జేబులోని నెక్లెసు!

సుందరం ముఖం చింతాక్రాంతమైపోయింది. జయరాం కొంతసేపు ఆశ్చర్యపడి, మరికొంతసేపు కోప్పడి, ఆ తరువాత ఎవరెవరు ఎప్పుడెప్పుడు గ్రీన్ రూములో ప్రవేశించారో వాకబు చేయసాగాడు. నటులందరూ గ్రీన్ రూములోకి వచ్చి వెళ్ళినవారున్నారంటూ కలతకలవి గగ్గోలు చేయసాగారు.

తన నెక్లెసు తన మెడలో పడితేగాని ఇక నటించడానికి వీల్లేదన్నట్టుగా ప్రభావతి ఒక కుర్చీలో విగ్రహంలా కూర్చుండిపోయింది.

చెమటతో దొప్ప దోగుతున్న ముఖాన్ని తుడుచుకొన్నైనా తుడుచుకోకుండా సుందరం పరుగెత్తి వచ్చాడు.

"ఇదిగో ప్రభావతిగారూ! మీ రిప్పుడు పెద్ద మనసు పెట్టకపోతే మా శ్రమంతా వృధా అయిపోతుంది. నెక్లెసు పోయినందుకు విచారపడకండి. అదెంత వెల అయినా నే నిచ్చుకుంటాను" అన్నాడు.

"మాటలకే మొచ్చె లెండి! నా నెక్లెసు అయిదు వందల రూపాయలు. కొని యింకా నెలరోజులు కాలేదు. పోయిందని తెలిస్తే మా అమ్మ మండిపడుతుంది" అంటూ కంట నీరు పెట్టుకుంది ప్రభావతి.

ప్రభావతి కంట కన్నీరు ఒలకడంతో సుందరం హృదయం ద్రవించిపోయింది. "ఆ అయిదు వందలకు నేను పూచీ పడుతున్నాను. ఇందుకు జయరాం గారు సాక్షి మా సమాజంలోని ప్రతి సభ్యుడూ సాక్షి!" అన్నాడు.

"ఇంకా నయం! భూదేవిని, ఆకాశవాణిని కోరుకున్నారుగారు" అంటూ ప్రభావతి పైకి లేచింది.

కానీ, ఆపాటికి తెరవెనుక జరిగిన ఈ అంతర్నాటకం ప్రేక్షకులకు కూడా తెలిసిపోయింది. అసలు నాటకంకన్నా ఈ అంతర్నాటకమే బాగున్నట్టు తోచడంవల్ల వాళ్ల దృష్టి నాటకంపైన లగ్నం కావడానికి వెనుకాడింది. అందుచేత నాటకం అనుకొన్నంత బాగా రక్తి కట్టడానికి వీల్లేకపోయింది!

స్వతహాగా శంకరానిది దొంగబుద్ధి గాదు. వేళా విశేషంవల్ల ఆ రోజు అలా జరిగినమాట నిజమే! శంకరం ఆ పాసిష్మెంటును ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా వదిలించుకోదలిచినాడు. నెక్లెసును ఓ కంసాలి చేతిలో పెట్టి "పీక బోయే ఆపద వచ్చిపడింది. లేకపోతే అమ్మేవాణ్ణిగాను. మదింపుచేసి ఎంత ముట్టజెప్పినా సరే! మారుమాటలేదు.." అన్నాడు.

నగను పరీక్షించి చూస్తూ కంసాలి కథలో చేపలా పక్కున నవ్వేశాడు.

"ఏమిటండీ! ఎందుకు నవ్వుతున్నారు?" అన్నాడు శంకరం తెల్లబోయి.

"మీరు గోల్డు కవరింగు చేసే కంపెనీలలో దేనికి వ్రాసినా సరే! ఇలాంటి నగ ఒకటి పార్సెల్లో వచ్చి మీ గుమ్మంలో వ్రాలుతుంది. పోస్టలు ఛార్జిలతో సహా దాని వెల యిరవై అయిదు రూపాయలకు మించదు"

తల వ్రేలాడవేసుకుని ఇంటిదారి పట్టిన శంకరానికి ఎదురింటి గుమ్మంలో సుందరం కనిపించాడు.

"కార్యవర్గ సమావేశానికి సైరి హాజరయ్యావేం శంకరం?" సుందరం ప్రశ్నించాడు.

"జబ్బే, బొత్తిగా మరచిపోయాననుకో సుందరం! ఏమైనా విశేషాలా?"

"చెప్పుకోదగిన విశేషమే! ప్రభావతి నెక్లెసు అయిదువందల రూపాయలు. మన సమితిలో సభ్యులు మొత్తం పాతికమంది విభాజ్యం అయిదు వందలు విభాజకం ఇరవై అయిదు. ఫలితం ఇరవై. శేషం సున్న. ఇంత లెక్కచేయగా తేలిన చిక్కని చక్కని నీతి— తిలాపాపం, తలా పిడికెడు!" ★

---

## వైజ్ఞానిక గాథాశతి-3




డాక్టర్

"చూచీ కూడా నమ్మని వాళ్లని ఏమనాలి?" నిన్న లేదాయె, నేడు కనబడిందాయె. చిన్న నలక ఏమీ కాదూ, గురుడికంటె తేజోవంతము. అరిస్టాటిలుగారికి ఈ నవ నక్షత్రములు ఏవీ కనబడక ఆయనగారు "ఆకాశము నిర్వికారము, స్థిరము, సత్యము" అని రాస్తే అదే ప్రమాణమట! కళ్ళకి కనబడే ఈ నోవా అబద్ధమట. పైగా ఎందుకయ్యా మీ కళ్లనే నమ్మరూ? అంటే ఎంత లేసి కోపాలా?.. ..గోళాన్ని దగ్గరగా చూడగలిగితే ఎంత బాగుండును? అనుకుంటూ గెలిలియో ఇంటికి వెళ్లాడు. వెనీసు రాజ్యంలో పేడువ నగరంలో 1604 లో ప్రొఫెసర్లకందరికీ ఉపన్యాసమిచ్చాడు గెలిలియో. ఆ సంవత్సరంలో ఒక క్రొత్త నక్షత్రము అగుపడింది. "అరిస్టాటిలు, 'ఆకాశం మార్పు చెర్పు లేనిది' అని ఎప్పుడో వ్రాసిపెట్టినదాన్నిబట్టి కొత్తవి ఏవీ రావుగదా ఆకాశంలోకి—మరి ఈ కొత్తది నక్షత్రంలాగ అవుతుందీ? ఇదేదో మాయ" అనుకున్నారు సంప్రదాయము ఘనీభవించి పోయిన ప్రొఫెసర్లు. గెలిలియో అప్పటికి ఒకమారు అరిస్టాటిలు చెప్పిన దాన్ని తప్పని చెప్పి పైసానగరంలో దాఖలా చూపించాడు. "ఇప్పుడది రెండోమారు" అని కినిసినారు ప్రొఫెసర్లు.

గెలిలియో తన బోధనలను తిరగ తోడుకోలేదు. 1609 లో నాసౌ రాకుమారుడికి ఎవరో సామంతుడు, నెదర్లాండు సులోచనకారుడు లిప్పర్షీ కటకములు (Lenses) తో నిర్మించిన దూరదర్శినిని కొని తీసుకొచ్చి చూపించాడట అని విన్నాడు గెలిలియో. వెంటనే సులోచనాల కటకములు రెండుకొని తానూ నిర్మించాడు ఒక దూరదర్శినిని. (సూర్యుడి వెల్తురి కటకంతో కేంద్రీకరించి కాగితాన్ని కాల్చడానికి దాని కాగితానికి ఎంత దూరాన పెట్టాలో ఆ దూరాన్ని నాభ్యంతరము (ఫోకల్ లెంగ్తు) అంటారు. రెండు కటకాల్ని వాటి నాభ్యంతరాలు కూడినంత దూరంలో ఒక గొట్టంలో బిగిస్తే అది దూరదర్శిని అవుతుంది) దానితో చేసిన మరో పెద్దలు దూరాన్నున్న వాటిని వింతగా చూచారట. గెలిలియో దానికన్నా శక్తివంతమైన దానిని—30 రెట్లు పెంచగలదానినిచేసి మొట్టమొదటి చంద్రుణ్ణి చూచాడు. కొండలూ లోయలూ, శిఖరాలూ మైదానాలూ కనబడ్డాయి. నక్షత్రాకాశం వైపు తిప్పితే వట్టి కంటికి అగపడని చుక్కలు దూరదర్శినిలో కనపడ్డాయి. ఆరు నక్షత్రాలుగా గోచరించే కృత్తిక (ప్లియడిస్) ముప్ఫయ్యారుగా కనబడింది. 'పాలపుంత' అనే చార (కాశీ రామేశ్వరాల దారి) నక్షత్రాల గుంపుగా కనబడింది. గురుగ్రహముచుట్టూ తిరిగే ఉపగ్రహాలు— భూమికి చంద్రునివంటివి నాలుగు కనబడ్డాయి. వాటికి సనక్కమల్లే వక్రగతి కానరాలేదు. భూమిచుట్టూ తిరుగుతున్నాయని ఆనాటివాడు ఎంచిన పెద్ద గ్రహాలకు కూడా వక్రగతి అన్నది ఉండదని, అవి సూర్యుడిచుట్టూ తిరుగుతున్నాయని తీర్మానించాడు గెలిలియో.

సూర్యుణ్ణి దూరదర్శినితో— నల్లగాజుముక్క అడ్డుపెట్టి— పరిశీలిస్తే సూర్యుడిమీద మచ్చలు కనపడ్డాయి. వాటిని రోజూచూపి, అవి జరుగుతూండడము గుర్తించి సూర్యుడు కూడ భూమిలాగా చంద్రుడిలాగా తన చుట్టూ తాను తిరుగుతున్నట్టు నిర్ధారించాడు. శుక్రుడు కూడా చంద్రుడిలాగే కళలు పెరిగి తరిగి కనపడ్డాడు.

ఇదంతా కనిపెట్టినది 1609–1610 సంవత్సరములో. యూరప్ అంతా దూరదర్శనులతో నిండిపోయింది. అంతా ఆకాశ పరిశోధకులే ★